క్లుప్తంగా

ఓటు హక్కును వినియోగించుకోండి



మహిళ ఓటును జాబితాలో పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీదేవి

ఏలూరు టౌన్: నగరంలోని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుని, సరైన నాయకులను ఎన్నుకోవాలని ఏలూరు వన్‌టౌన్ 7వ డివిజన్ కార్పొరేటర్, క్లస్టర్-1 మహిళా అధ్యక్షురాలు పిల్లంగోళ్ల శ్రీదేవి కోరారు. ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని ఆదేశాల మేరకు నగరంలో ఇంటింటికీ వెళ్లి ఓటు వెరిఫికేషన్ కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంట్లోనూ సభ్యులకు ఓటు ఉన్నది, లేనిదీ పరిశీలించారు. ఓటరు జాబితాలో టీడీపీ నేతలు అవకతవకలు చేస్తున్న నేపథ్యంలో ఓటు హక్కు కోల్పోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఓటు జాబితాలో పేరు పరిశీలించుకోవాలని ఆమె కోరారు.

ప్రమాదాల నివారణపై పోటీలు



పోటీలు నిర్వహిస్తున్న ప్రజా రవాణా శాఖ అధికారులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు బుధవారం ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాదాల నివారణపై చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. స్థానిక ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నగరంలోని ఇతర పాఠశాలల్లోనూ పోటీలు నిర్వహించి, ఈ నెల 14న రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేస్తామని ఏలూరు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్వీఆర్ వరప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఏలూరు డిపో మేనేజర్ బి.వాణి, అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ జి.ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ శ్రీధర్‌కు అభినందనలు

ఏలూరు రూరల్: ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ డిప్యూటీ చైర్మన్‌గా నియమితులైన ఎంపీ కోటగిరి శ్రీధర్‌కు ఏలూరు ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి నాగేశ్వరరావు, అడపా సత్యనారాయణ, పలువురు సభ్యులు బుధవారం ఓ ప్రకటనలో అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో ఫుట్‌బాల్ క్రీడకు మరింత వన్నె తెచ్చిన శ్రీధర్ జాతీయ స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో ఫుట్‌బాల్ అభివృద్ధికి కృషి చేస్తారని ఆకాంక్షించారు. శ్రీధర్‌కు సరైన గౌరవం దక్కిందని పేర్కొన్నారు.

సొంత గ్రామాల్లోనే మెరుగైన వైద్యం



కార్యక్రమంలో మందులు పంపిణీ చేస్తున్న మేయర్ నూర్జహాన్ చిత్రంలో డిప్యూటీ మేయర్లు



మాట్లాడుతున్న మేయర్ నూర్జహాన్, చిత్రంలో కోఆప్షన్ సభ్యుడు పెదబాబు, డిప్యూటీ మేయర్లు

- జగనన్న సురక్ష ఫేజ్-2లో 11,700 మందికి సేవలు
- ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్

ఏలూరు టౌన్: పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు సొంత గ్రామాల్లోనే మెరుగైన వైద్యసేవలు పొందేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన మహా యజ్ఞమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమం ఏలూరు తంగెళ్లమూడిలోని యూపీహెచ్‌సీలో బుధవారం నిర్వహించారు. ఎంఆర్‌సీ కాలనీ సచివాలయం పరిధిలోని ప్రజలకు స్పెషలిస్టు డాక్టర్లచే మెడికల్ క్యాంపు ఏర్పాటుచేశారు. ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును ప్రారంభించిన మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-1 కార్యక్రమం 2023 నవంబరు నెలలో పూర్తి చేశామని, ఫేజ్-2 ఆరోగ్య సురక్ష కార్యక్రమం జనవరి 1వ తేదీ నుంచి ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో చేపడుతున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇళ్ల వద్దకే స్పెషలిస్టు డాక్టర్లను పంపి ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నారని తెలిపారు. రోగులకు అవసరమైతే శస్త్ర చికిత్సల కోసం ఆరోగ్యశ్రీ పథకంలో ప్రైవేటు హాస్పటల్స్‌కు పంపుతున్నారని వివరించారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్షల వరకు వైద్యసేవలు, చికిత్సలు అందించేలా శ్రద్ధ వహిస్తున్నారని చెప్పారు. జగనన్న ఆరోగ్యసురక్ష ఫేజ్-2లో ఇప్పటి వరకు 92 మంది వైద్యులు, 64 మంది స్పెషలిస్టు డాక్టర్లతో 11,700 మందికి ఓపీ సేవలు అందించారని, మూడు వేల మందికి కంటి పరీక్షలు చేశారని వివరించారు. ఆరోగ్య సురక్షలో నరాల సమస్యలతో బాధపడుతున్న వారు, గర్భిణులు, చిన్న పిల్లలకు కూడా వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు విద్య, వైద్య రంగంలో విశేష సేవలందిస్తూ ఎన్నికల హామీలను నూరుశాతం అమలు చేసేందుకు శ్రమిస్తోన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, కార్పొరేటర్లు దేవరకొండ శ్రీనివాస్, నున్నా స్వాతి శ్రీదేవి, నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, అదనపు కమిషనర్ జీ.చంద్రయ్య, హెల్త్ సెక్షన్ సూపరింటెండెంట్ సిరాజుద్దీన్ ఉన్నారు.

వైఎస్సార్ సీపీ హయాంలోనే దొమ్మర్లకు గుర్తింపు



సమావేశంలో పాల్గొన్న ఈడా చైర్మన్ శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు రాజగోపాలాచారి

ఏలూరు (టూటౌన్): వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే తమకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత దక్కిందని ఏలూరు నగరంలోని దొమ్మర సంఘీయులు సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్ఆర్‌పేటలో దొమ్మర సామాజిక వర్గీయుల ఆత్మీయ సమావేశం ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ ఏలూరు నగర అధ్యక్షుడు లక్కోజు రాజగోపాలాచారి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా దొమ్మర సామాజిక వర్గం అధ్యక్షులు మస్తాన్‌రావు, కాళిదాసు దుర్గారావులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆళ్ల నాని వచ్చిన తర్వాతే తమకు మార్కెట్ డైరెక్టర్ పదవి ఇచ్చి గుర్తించారని తెలిపారు. పూర్వం కుల సర్టిఫికెట్, రేషన్ కార్డుల కోసం అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చేందని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో తమకు న్యాయం జరిగిందని చెప్పారు. తాము పెద్దపెద్ద చదువులు చదువుకోవడానికి కారకులైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆళ్ల నానిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇడా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం బీసీలకు అనేక వాగ్దానాలిచ్చి నెరవేర్చలేదని ఆరోపించారు. జన్మభూమి కమిటీల పేరుతో అక్రమాలకు పాల్పడ్డారని, డ్వాక్రా రుణమాఫీ చేస్తానని చేయలేదని, పెన్షన్లు సక్రమంగా అర్హులకు ఇవ్వలేదని గుర్తుచేశారు. బీసీలంతా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి తిరిగి పట్టం కట్టాలని పిలుపు నిచ్చారు. వైఎస్సార్ సీపీ బీసీ సెల్ నగర అధ్యక్షుడు రాజగోపాలాచారి మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరిగిందంటే ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలోనేనని వివరించారు. ఎమ్మెల్యే నాని బీసీలకు అత్యధిక పదవులు కట్టబెట్టి, బీసీల పక్షపాతిగా పేరుగాంచారని చెప్పారు. ఏలూరు ఎంపీ సీటు బీసీ అయిన కారుమూరి సునీల్‌కి కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి సునీల్, ఎమ్మెల్యే అభ్యర్థి నానిలకు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో దొమ్మర సామాజిక వర్గం నాయకులు, పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

చురుగ్గా జగనన్న కాలనీ స్థలాల రిజిస్ట్రేషన్



చొదిమెళ్ల సచివాలయంలో స్థలాల రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న లబ్ధిదారులు

ఏలూరు రూరల్: ఏలూరు నగరం, ఏలూరు రూరల్ గ్రామాల్లోని జగనన్న కాలనీ ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ చురుగ్గా సాగుతోంది. బుధవారం వందల సంఖ్యలో లబ్ధిదారులు గ్రామ సచివాలయాల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. రెండురోజుల క్రితం ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించడంతో పేదల్లో హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి. పైసా ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేయడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వీఆర్వో లాగిన్ ద్వారా ఏపీ స్టాంప్స్, రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్ తెరిచి లబ్ధిదారు పేరు, వేలిముద్రతో పాటు పట్టా నెంబర్ ఎంటర్ చేయడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమౌతోంది. సచివాలయ అడ్మిన్ వేలిముద్రతో రిజిస్ట్రేషన్ ముగుస్తుంది. ఈ మొత్తం వ్యవహారం మూడు నుంచి ఐదు నిమిషాల వ్యవధిలో పూర్తవుతుంది. రిజిస్ట్రేషన్ ఖర్చు సుమారు రూ.18 వేలు ఆదా అవుతోందని లబ్ధిదారులు చెబుతున్నారు.

మెప్మా సహకారంతో బ్యాగుల తయారీ



మెప్మా సహకారంతో ఏర్పాటు చేసిన క్లాత్ బ్యాగుల తయారీ స్క్రీన్ ప్రింటింగ్ షాపు



షాపును ప్రారంభిస్తున్న పార్టీ నాయకులు గుదూరి ప్రసాద్

ఏలూరు టౌన్: ఏలూరు పట్టణ పేదల నిర్మూలన సంస్థ (మెప్మా) సహకారంతో సీఆర్ఆర్ కళాశాల ప్రాంతంలో ఏర్పాటుచేసిన పట్టణ ప్రగతి యూనిట్‌ను వైఎస్సార్ సీపీ నాయకుడు గుదూరి ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ మహిళల సుస్థిర జీవనోపాధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. మహిళలను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించేలా స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ ఇచ్చి, వారిలో నైపుణ్యాలను మెరుగుపరుస్తూ జీవనోపాధి పొందేలా చర్యలు చేపట్టారని తెలిపారు. మెప్మా సిటీ మిషన్ మేనేజర్ కె.సుధాకరరావు, డీపీఎం యూ దీప, మెప్మా సిబ్బంది ఉన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి



సమావేశంలో ఇడా చైర్మన్ శ్రీనివాస్, కార్పొరేటర్ దాసు, బీసీ సెల్ అధ్యక్షుడు గోపి



పాల్గొన్న సచివాలయ ఉద్యోగులు

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేస్తూ సచివాలయ వ్యవస్థను అమల్లోకి తెచ్చారని, ప్రతి వ్యక్తికీ ఇంటి సమీపంలోనే ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్ అన్నారు. ఏలూరు 44వ డివిజన్ నూకాలమ్మ గుడి సమీపంలో 22వ సచివాలయంలో బుధవారం సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సేవలన్ని ఉచితంగా ప్రజలకు అందించేందుకు సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లే సారథులుగా ఉండాలని, చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను దోచుకున్నారని, పథకాలు కావాలంటే జన్మభూమి కమిటీలు, ప్రజాప్రతినిధుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి ఉండేదని గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తొలినాళ్లలోనే యువతకు రాష్ట్ర వ్యాప్తంగా 1.34 లక్షల సచివాలయ ఉద్యోగాలు కల్పించారని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పాలిమేర దాసు, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ నగర అధ్యక్షుడు లక్కోజు రాజగోపాలాచారి (గోపి) తదితరులున్నారు.

15వ డివిజన్‌లో డ్రెయినేజీ పరిశీలన



ఆముదాల అప్పలస్వామి కాలనీలో డ్రెయినేజీని పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటకృష్ణ

ఏలూరు రూరల్ : ఏలూరు నగరంలో పక్కా డ్రెయినేజీ నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశామని నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ అన్నారు. బుధవారం ఆయన కార్పొరేటర్ తంగెళ్ల రాముతో కలిసి 15వ డివిజన్‌లో పర్యటించారు. ఆముదాల అప్పలస్వామి కాలనీలో డ్రెయినేజీ వ్యవస్థను పరిశీలించారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని సూచనలతో విలీన గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్పొరేటర్ రాము మాట్లాడుతూ పేదల అధికంగా నివసించే 15వ డివిజన్‌లో రూ.30 లక్షలతో డ్రెయినేజీ వ్యవస్థ అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే నానిని కోరాన న్నారు. దీనిపై ఆయన స్పందించి అధికారులచే ప్రణాళిక రూపొందించారని తెలిపారు. కొద్దిరోజుల్లో పక్కా డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభమౌతాయని చెప్పారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

అయోధ్యకు బయలుదేరిన భక్తులు



రైల్వే స్టేషన్‌లో వీడ్కోలు చెప్పేందుకు వెళ్లిన నాయకులు

ఏలూరు (టూటౌన్): జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి అయోధ్య బాల రాముడు దర్శనానికి వెళుతున్న 300 మంది భక్తులకు ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్ నుంచి బుధవారం బీజేపీ శ్రేణులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బీజేపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు సీహెచ్ విక్రమ్ కిషోర్, తపన ఫౌండేషన్ చైర్మన్ జి.రేణుకా చౌదరిలు మాట్లాడుతూ బాలరాముని దర్శనానికి వెళ్లిన భక్తులు అయోధ్యలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తపన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఏర్పాటు చేసిన అన్నప్రసాదరం స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో బి.నిర్మలా కిషోర్, కోడూరి లక్ష్మీనారాయణ, కట్నేని కృష్ణప్రసాద్, నాగం శివ, నడపన దాన భాస్కరరావు, మత్తే శ్రీనివాస శాస్త్రి, అడపాక నాగ సురేష్, మరక రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీసీ స్టడీ సర్కిల్‌లో ఆకస్మిక తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న శివశ్రీనివాస్

ఏలూరు (టూటౌన్): ఏలూరు అంబేడ్కర్ నగర్‌లోని బీసీ స్టడీ సర్కిల్‌ను బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ జె.శివ శ్రీనివాస్, జాయింట్ డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రూప్-2 పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు విద్యాబోధన, మాక్ టెస్టులు, సబ్జెక్టు వారీగా బోధన, మార్కుల వివరాలపై ఆరా తీశారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తోన్న శిక్షణను వినియోగించుకుని, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. స్టడీ సర్కిల్‌లోని లైబ్రరీని సందర్శించి గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్ష స్టడీ మెటిరియల్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఏలూరు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఆర్‌వీ నాగరాణి, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

పెదవేగి : ఆటపాటలతో విద్యార్థుల్లోని ప్రతిభ బయటకొస్తుందని భోగాపురం హెచ్ఎం వీఎస్‌వీ లక్ష్మీ అన్నారు. పెదవేగి మండలం భోగాపురం, కొప్పాక గ్రామాల్లోని హైస్కూళ్లలో 120 మంది బాల బాలికలకు చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ క్రాఫ్ట్ ఆధ్వర్యంలో బాలమేళా పేరుతో ఫన్నీ గేమ్స్, బెలూన్ గేమ్, లక్ సర్కిల్, న్యూమరికల్ గేమ్, గ్లాస్ అండ్ వాటర్, బాలన్స్ సర్కిల్ ఆటల పోటీలు సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ విభాగాల్లో నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు పాల్గొన్నవారికీ బహుమతులు అందజేశారు.

రోడ్లకు రూ.90 లక్షల మంజూరు

భీమడోలు: రోడ్డు నిర్మాణం, మరమ్మతులకు రూ.90 లక్షల నిధులు మంజూరయ్యాయని భీమడోలు ఆర్ అండ్ బీ ఏఈ జే.భాస్కరరావు బుధవారం తెలిపారు. భీమడోలు జంక్షన్ నుంచి భీమడోలు రైల్వే గేటు వరకు మరమ్మతులకు రూ.10 లక్షల మంజూరయ్యాయన్నారు. వాటికి ఈనెల 9న టెండర్లు ఖరారు కానున్నాయని తెలిపారు. భువనపల్లి నుంచి అడవికొలను, చెట్టున్నపాడు నుంచి మల్లవరం వరకు ఉన్న రహదారుల నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరయ్యాయన్నారు. చెట్టున్నపాడు నుంచి మల్లవరంకు రెండు కిలోమీటర్ల మేర రూ.80 లక్షలతో కొత్త రోడ్డును నిర్మిస్తామన్నారు.

చిన్నారి శశాంత్ వైద్యానికి సీఎంఆర్ఎఫ్



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న జేసీ లావణ్యవేణి

ఏలూరు(మెట్రో): మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతోన్న పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు గ్రామానికి చెందిన బద్దా వాసు కుమారుడు శశాంత్ వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లక్ష రూపాయలు మంజూరు చేశారు. ఈ మేరకు చెక్కును ఏలూరులోని జిల్లా జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి చేతుల మీదుగా శశాంత్ తల్లి ఇందిరకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కుమారుడు మెదడు వైద్య ఖర్చులకు రూ.లక్ష మంజూరు చేయించడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పథకాల వినియోగంపై అవగాహన

పెదపాడు : యువత ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందాలని ఏపీఎం దాసరి సుమలత అన్నారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆదేశాల మేరకు పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో సంక్షేమ పథకాల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం సుమలత మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ద్వారా అనేక మంది స్వయం ఉపాధి పొందుతున్నారని చెప్పారు. వైఎస్సార్ ఆసరా, జగనన్న చేయూత లబ్ధితో కొందరు డ్వాక్రా మహిళలు పచ్చళ్ల తయారీ, కిరాణా, పాల వ్యాపారం, గేదెల పెంపకం వంటివి చేస్తున్నారని వివరించారు. పీఎంఈజీపీ పథకం ద్వారా చేపట్టే పచ్చళ్ల తయారీ, స్వీట్లు తయారీ, టెంట్‌హౌస్, సౌండ్‌సిస్టమ్ వంటివి వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, గేదెల పెంపకం పథకాలు కూడా ఉన్నాయని, వాటికోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రుణాలు పొందిన వారికి రూ.30 శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకుడు, గోగుంట సొసైటీ అధ్యక్షుడు భావరాజు సత్యనారాయణ, సంబంగి శ్రావణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో యువత వివిధ యూనిట్లు స్థాపించేలా చర్యలు చేపడతామని ముక్కు సత్యనారాయణ తెలిపారు. సీసీ వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు ఆనంద్ గంగాడ వెంకట్రావు పాల్గొన్నారు.

చెరువు శుభ్రతకు చర్యలు చేపట్టండి

పెదపాడు : మంచినీటి చెరువును శుభ్రపరిచేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్ అధికారులను కోరారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆదేశాల మేరకు స్థానికుడు ముక్కు సత్యనారాయణ, వసంతవాడ గ్రామంలో ఏఎంసీ చైర్మన్ ప్రసాద్ పర్యటించారు. మంచినీటి చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క, నాచు, తూడును తొలగించాలని కోరడంతో, సమస్య పరిష్కారానికి తగు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ప్రసాద్ సూచించారు. పశువుల ఆసుపత్రి వద్ద బోర్‌వెల్ గ్రామస్తులకు ఉపయోగపడేలా చూడాలన్నారు. పశువుల ఆసుపత్రి వద్ద ఖాళీగా ఉన్న స్థల ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు. స్థానిక నాయకులు భావరాజు సత్యనారాయణ, సంబంగి శ్రావణ్‌కుమార్‌లతో గ్రామాభివృద్ధిపై చర్చించి పనులు చేపడతామని స్థానిక పెద్దలు సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జె.తేజరతన్, తహసీల్దార్ భావన్నారాయణ, ఆర్ఐ బలుసు గీతిక, చింతల ఆనంద్, గొంగాడ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్ట్

ఏలూరు టౌన్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఏలూరు నగర శివారు సత్రంపాడుకు చెందిన భాగ్యరాజు సత్రంపాడు కూడలిలో బుధవారం రాత్రి మద్యం అమ్ముతుండగా త్రీటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎనిమిది మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

జేసీబీ దగ్ధం

ఏలూరు టౌన్: ఏలూరు బీడీ కాలనీలో రోడ్డు పక్కన నిలుపుదల చేసిన జేసీబీ వాహనం బుధవారం తెల్లవారుజామున దగ్ధమైంది. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు తగలబెట్టారా లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనేది దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	30	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	18	చిక్కుడు కాయలు	40
వంకాయలు (కాంతులు)	24	చామదుంపలు	60-70
వంకాయలు (తెలుపు)	32	ములక్కాడలు	10-12
బెండకాయలు	44	కంద	70
పచ్చిమిర్చి	36	బీట్‌రూట్	36
కాకర కాయలు	50	కీరా దోస	30
బీరకాయలు	40	ఫ్రెంచ్‌బీన్స్	60
బీరకాయలు (పందిరి)	--	అల్లం	120
క్యాబేజీ	22	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్	30-36	పాలకూర	10
దొండకాయలు	36	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	20-25	గోంగూర	08
గోరుచిక్కుడు	34	పుదీనా	05
దోసకాయలు	30	బఠాణి	--
ఆనబకాయ (1)	20-25	క్యాప్సికమ్	60
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	28

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	38
ఏలూరు -బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	31
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.30	44
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	37
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	16.00	37

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	24
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	23
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	23
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	28
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	24
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	21.00	4804	30
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34